بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

సంపుటి 1 | సంచిక 15

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

10 రమజాన్ 1437 హి.ఖ, 16 ఎహసాన్ 1395, హి.శ, 16 జూన్ 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హ్జ్రత్ అమీరుల్ మువిునీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరే అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం వలన అల్లాహ్ తాలా ఎంతగా హర్షంను వ్యక్తం చేయునో తెలియుచున్నది. అందుకు ప్రతిఫలంగా పాపములను మన్నించును. వారి ఆత్మను పరిశుద్ధముగా చేసి దానిని స్వయంగా రక్షించును. ఇట్టి పరిస్థితులలో నాకు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విశ్వాసం తీసుకరావలసిన అవసరం లేదని అనేవాడు ఎంతటి దౌర్భాగ్యుడు.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

(۹) قولہ تعالیٰ اِنَّ الَّذِیۡنَ یَکۡفُرُوۡنَ بِاللّٰہِ وَرُسُلِہٖ وَیُرِیۡدُوۡنَ اَنۡ یُّفَرِّقُوۡا بَیۡنَ اللّٰہِ وَرُسُلِہٖ وَیَقُوۡلُوۡنَ نُؤۡمِنُ بِبَعۡضٍ وَّنَکۡفُرُ بِبَعۡضٍ ۙ وَّیُرِیۡدُوۡنَ اَنۡ یَّتَّخِذُوۡا بَیۡنَ ذٰلِکَ سَبِیۡلًا ○ اُولٰٓئِکَ ہُمُ الۡکٰفِرُوۡنَ حَقًّا ۚ وَاَعۡتَدۡنَا لِلۡکٰفِرِیۡنَ عَذَابًا مُّہِیۡنًا ○ وَالَّذِیۡنَ اٰمَنُوۡا بِاللّٰہِ وَرُسُلِہٖ وَلَمۡ یُفَرِّقُوۡا بَیۡنَ اَحَدٍ مِّنۡہُمۡ اُولٰٓئِکَ سَوۡفَ یُؤۡتِیۡہِمۡ اُجُوۡرَہُمۡ (الجزو نمبر ۶ سورۃ نساء)

**(అనువాదము)** అల్లాహ్‌ను అతని ప్రవక్తలను నిరాకరించువారు, అల్లాహ్ మధ్య, అతని ప్రవక్తల మధ్య భేదభావమును పాటించుటకు ఇష్టపడుదురు. వారు " మేము కొందరు ప్రవక్తలను విశ్వసించెదము, మరి కొందరిని విశ్వసించము" అని పలుకుచు మధ్యే మార్గమును అవలంభించుటకు ప్రయత్నించెదరు. వారు యదార్థముగా ధర్మ హీనులు. మేము ఇట్టి ధర్మహీనుల కొరకు అవమానకరమైన శిక్షను విధించి యున్నాము. అల్లాహ్‌ను అతని ప్రవక్తలను (అందరిని) విశ్వసించిన వారికి వారి (ప్రవక్తల) మధ్య భేధము పాటింపని వారికి అల్లాహ్ త్వరలోనే సత్ఫలితాలు అందజేయును. (అన్నిసా:151-153)

నా ఈ రచన వలన నాతో దూరమైన మత భ్రష్టుడైన మియాం అబ్దుల్ హఖ్ ఇప్పుడు ఎక్కడున్నాడు. అల్లాహ్ తాలా తన అస్థిత్వంపై విశ్వాసంను తీసుక వచ్చుటను ప్రవక్తలపై విశ్వాసం తెచ్చుటతో ఏవిధముగా అనుసంధానం చేసినాడో ఇప్పుడు కండ్లను పూర్తిగా తెరచి చూడవలెను. అందులో గల అంతర్యం ఏమిటనగా మానవునిలో ఏకేశ్వరోపాసానంను స్వీకరించు సామర్థ్యములను రాయిలో దాగి ఉన్న నిప్పు వలే దాచిపెట్టడం జరిగినది. ప్రవక్తల ఉనికి నిప్పును వెలిగించు చెకుముకి రాయి వలె నిర్ధారించడమైనది. అందుకే చెకుముకి రాయి లాంటి ప్రవక్తల ఉనికి లేకుండా ఏకేశ్వరోపాసానపు భక్తి హృదయంలో కలుగడం ఏమాత్రం సాధ్యము కాదు. దైవత్వంను కేవలం ప్రవక్తలే భూమండలంనకు తీసుకవచ్చెదరు. మరియు వారి మార్గదర్శనంలోనే దానిని మనము పొందగలుగుతాము. దైవం ఒక రహస్యం. దాని రూపురేఖలు కేవలం ప్రవక్తల ద్వారనే ప్రకటితమవుతాయి. ☐

(۱۰) قولہ تعالیٰ یٰۤاَیُّہَا النَّاسُ قَدۡ جَآءَکُمُ الرَّسُوۡلُ بِالۡحَقِّ مِنۡ رَّبِّکُمۡ فَاٰمِنُوۡا خَیۡرًا لَّکُمۡ ؕ وَاِنۡ تَکۡفُرُوۡا فَاِنَّ لِلّٰہِ مَا فِی السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ وَکَانَ اللّٰہُ عَلِیۡمًا حَکِیۡمًا (الجزو نمبر ۶ سورۃ نساء)

**(అనువాదము)** ఓ మానవులారా! ఈ ప్రవక్త మీ ప్రభువు నుండి సత్యమును గ్రహించి వచ్చినాడు. కావున విశ్వసింపుడు. (ఇది) మీకు మంచిది. మీరు విశ్వసింపనిచో భూమాకాశ్యముల యందు ఉన్నదంతయు నిశ్చయముగా అల్లాహ్‌కు సంబంధించినదేనని (తెలిసికొనుడు) అల్లాహ్ సర్వజ్ఞుడు, వివేక వంతుడు. (అన్నిసా:171)

(۱۱) قولہ تعالیٰ کُلَّمَاۤ اُلۡقِیَ فِیۡہَا فَوۡجٌ سَاَلَہُمۡ خَزَنَتُہَاۤ اَلَمۡ یَاۡتِکُمۡ نَذِیۡرٌ ○ قَالُوۡا بَلٰی قَدۡ جَآءَنَا نَذِیۡرٌ ۬ۙ فَکَذَّبۡنَا وَقُلۡنَا مَا نَزَّلَ اللّٰہُ مِنۡ شَیۡءٍ ۚۖ (الجزو نمبر ۲۹ سورۃ الملک)

**(అనువాదము)** దానిలో ఏదేని ఒక అవిశ్వాస బృందమును పడవేసినప్పుడు, దాని (నరకము) ద్వార పాలకులు వారితో " మీ వద్దకు ఏ సందేశహరుడు రాలేదా?" అని ప్రశ్నించుదురు. వారందురు " అవును మా వద్దకు సందేశహరుడు తప్పక వచ్చి యుండెను, కాని మేము అతనిని నిరాకరించితిమి," అతనితో "అల్లాహ్ ఏమియు అవతరింప జేయలేదని" కూడ అంటిమి. ( అల్ ముల్క్: 9,10)

ఈ సూక్తి ద్వారా తెలుయునది ఏమనగా నరకవాసులు నరకంలో కేవలం ఎందుకు పడవేయుదురనగా వారు సమయానుకూలపు ప్రవక్తలను విశ్వసించలేదు కావున.

(۱۲) قولہ تعالیٰ اِنَّمَا الۡمُؤۡمِنُوۡنَ الَّذِیۡنَ اٰمَنُوۡا بِاللّٰہِ وَرَسُوۡلِہٖ ثُمَّ لَمۡ یَرۡتَابُوۡا

**(అనువాదము)** అల్లాహ్ అతని ప్రవక్తను విశ్వసించినవారే విశ్వాసులు. తరువాత అనుమానించరు. (అల్ హుజురాత్:16)

ఈ సూక్తి ద్వారా మనకు తెలియునది ఏమనగా దేవుని దృష్టిలో విశ్వాసులు ఎవరనగా, ఎవరైతే కేవలం అల్లాహ్ తాలానే విశ్వసించకుండా అల్లాహ్‌పై, అతని ప్రవక్తలపై విశ్వాసంను కల్గియుందురో వారు విశ్వాసులు. ఇట్టి పరిస్థితులలో ప్రవక్తలను విశ్వసించ కుండా విముక్తిని ఎలా పొందగలరు?మరియు ప్రవక్తలను విశ్వసించనప్పుడు మరి దైవభక్తి ఏం ప్రయోజనాన్ని ఇస్తుంది.

(۱۳) قولہ تعالیٰ وَمَا مَنَعَہُمۡ اَنۡ تُقۡبَلَ مِنۡہُمۡ نَفَقٰتُہُمۡ اِلَّاۤ اَنَّہُمۡ کَفَرُوۡا بِاللّٰہِ وَبِرَسُوۡلِہٖ

**(అనువాదము)** అల్లాహ్, అతని ప్రవక్తలను నిరాకిరించడమే గాకా వారు ప్రార్థనలు (నమాజ్) సోమరులుగా చేయుచుండిరి. (అత్తౌబా:54)

ఈ సూక్తి ద్వారా మనకు తెలియునది ఏమనగా ఎవరైతే ప్రవక్తలను విశ్వసించరో వారి కర్మలన్నియు వృథా చేయబడుతాయి. అల్లాహ్ తాలా వారిని స్వీకరించడు. కావున ఒకవైపు కర్మలన్నియు వృదా గావింప బడుచున్నప్పుడు మరో వైపు ముక్తి ఎలా లభిస్తుంది?. ❄

(۱۴) قولہ تعالیٰ وَالَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَاٰمَنُوۡا بِمَا نُزِّلَ عَلٰی مُحَمَّدٍ وَّہُوَ الۡحَقُّ مِنۡ رَّبِّہِمۡ ۙ کَفَّرَ عَنۡہُمۡ سَیِّاٰتِہِمۡ وَاَصۡلَحَ بَالَہُمۡ (الجزو نمبر ۲۶ سورۃ محمد)

**(అనువాదము)** విశ్వసించిన వారు, విశ్వాసం ప్రకారం కర్మలు చేసి ముహమ్మద్ (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం) పై అవతరించిన దానిని విశ్వసించిన అదే వారి ప్రభువు వైపు నుండి సత్యము. వారి పాపములను అల్లాహ్ కప్పివేయును. వారి పరిస్థితులను చక్క బెట్టును. (ముహమ్మద్: 3)

ఈ సూక్తి ద్వారా మనకు తెలియునది ఏమనగా ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం వలన అల్లాహ్ తాలా ఎంతగా హర్షంను వ్యక్తం చేయునో తెలియుచున్నది. అందుకు ప్రతిఫలంగా పాపములను మన్నించును. వారి ఆత్మను పరిశుద్ధముగా చేసి దానిని స్వయంగా రక్షించును. ఇట్టి పరిస్థితులలో నాకు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విశ్వాసం తీసుకరావలసిన అవసరం లేదని అనేవాడు ఎంతటి దౌర్భాగ్యుడు. అంతేగాకా అతనికి గల పొగరు వలన, గర్వం వలన అలా మాట్లాడుచుండును. (మహా కవి) సాది (రహ్మ) సత్యమే పలికిరి:

محال ست سعدی کہ راہِ صفا توان رفت جز درپئے مصطفےٰ

برد مہر آن شاہ سوئے بہشت حرام است بر غیر بُوئے بہشت

(హఖీఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 130-133)

---

☐ ఒక సారి ఇలా జరిగెను. దురూద్ షరీఫ్ చదువుటలో అనగా ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుటలో సుదీర్ఘ కాలము వరకు నేను చాలా నిమగ్నమై యుంటిని. ఎందుకనగా అల్లాహ్ తఆలా మార్గములు చాలా సున్నితమైనందున నబీ కరీం సంబంధము లేనిదే లభించవని నాకు నమ్మకముండెను. దేవుడు కూడ ఇట్లనెను. وَابۡتَغُوۡۤا اِلَیۡہِ الۡوَسِیۡلَۃَ అప్పుడు ఒక కాలము తరువాత నేను సత్యస్వప్నములో ఇట్లు చూచితిని. నీరు త్రాగించేవా వారిద్దరు వచ్చినారు. ఒకరు లోపలి దారి నుండి మరొకరు బయటి దారి నుండి నా గృహములో ప్రవేశించినారు. వారు భుజములపై కాంతుల కుండలు యుండెను. ఇట్లనుచుండిరి. ھٰذا بما صلّیت علیٰ محمّدٍ ఇవి నీవు ముహమ్మద్ సల్లంపై పంపినవే.

❄ ఈ సూక్తులన్నియు ప్రవక్త ఉనికి తెలిసిన, ప్రవక్త ఆహ్వానము అందిన వారి గురించి గలవు. ప్రవక్త ఉనికి గురించి తెలియని, ప్రవక్త ఆహ్వానము అందని వారి గురించి మనము ఏమియును చెప్పలేము. వారి పరిస్థితులు దేవునికి తెలుసు. అతడు తన కరుణ, న్యాయమునకు అనుగుణంగా వ్యవహరించును.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం** :-

(03.7.2015 నాటి హుజూర్ గారి జుమా ప్రసంగం రంజాన్‌నుగూర్చి) - (2 భాగం)

న్యాయాన్ని నెరవేర్చడం, అన్యాయాన్ని నివారించే వ్యాసం అంతులేనిది. అంతేగాకా వీటి ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను ఒక విశ్వాసి అర్థం చేసుకుంటాడని భావించుకోవచ్చును.ఆ విషయాన్ని అర్థం చేసుకొనుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఉపదేశం మనకు సహకరించును. వారు ( స.అ.సం) ఇలా తెల్పిరి: మూడు విషయాలలో ఒక ముసల్మాను హృదయం అన్యాయమునకు పాల్పడదు, అవి 1) దేవుని కార్యములో స్వచ్ఛత, 2) ముసల్మానులందిరి క్షేమమును కోరుట, 3) సమాజంతో కలసి మెలసి ఉండుట.

(సునన్ అద్దారమిల్ ముఖద్దమా బాబ్ ఇక్తదా బిల్ ఉలమా హదీస్ నం: 236, ప్రచురణ బేయిరూత్ ,లిబ్‌నాన్2000)

ఇందులో అల్లాహ్ తాలా యెక్క హక్కు గలదు, అతని దాసుల హక్కు మరియు సమాజం పట్ల విధేయత చూపించే హక్కు కూడ గలదు. ఈ మూడు విషయాలు కూడ ఇందులో గలవు. కేవలం అల్లాహ్ ఆరాధనలు చేయడమే గాక అతని ధర్మస్థాపన మరియు స్థిరత్వమునకై మనకు అప్పగించిన బాధ్యతల నన్నింటిని నెరవేర్చుట కూడ అల్లాహ్ తాలా హక్కును చెల్లించుటయే. మరియు పదవి దారులకు అప్పగించిన బాధ్యతలను ప్రతి వ్యక్తి, ప్రతి సేవకుడు దైవభీతిని తలచుకొని మనకు అప్పగించిన బాధ్యతలను మనము ఎంతవరకు నెరవేర్చామని పరిశీలించుకొన్నచో మనము మన వృత్తికి ఎంతవరకు న్యాయము చేకూర్చుతున్నామో మనకు స్వయంగా తెలిసిపోతుంది. అయినప్పటికి అల్లాహ్ యెక్క ప్రవక్త మరల ఇలా తెల్పిరి: నీ సోదరుల హక్కులను నెరవేర్చనిచో అది కూడ అన్యాయముగానే పరిగణించబడును. మీ హస్తముల ద్వారా, మీ వాక్కుల ద్వారా ఇతరులకు ఏదైన బాధ కల్గినచో మీరు ఒక ముసల్మానులై కూడ తమ బాధ్యతలను నెరవేర్చని వారగుదురు. అలా బాధ్యతను నెరవేర్చకుండ మీరు అన్యాయము చేసిన వారిలో లెక్కించబడుదురు. ( సునన్ అత్తిర్మిజ్ కితాబుల్ బిర్రు వ స్వలాత్, బాబ్ మా జాఆ ఫి షఫ్‌కతుల్ ముస్లిం హదీస్ 1927) అంతేగాకా తన హస్తములతో, తమ నాలుకతో ఇతరులకు ఎలాంటి బాధ కలుగకుండ జాగ్రత పడుట ఒక ముస్లింకు అనివార్యమని మరో కథనములో కూడ గలదు.

(సునన్ అత్తిర్మిజ్ కితాబుల్ ఈమాన్ బాబ్ మా జాఆ ఫి ఇన్నల్ ముస్లిమ మన్ సలమల్ ముస్లిమూన్ మిన్ లిసాని, వ యద్దైహి హదీస్ నం 2627)

ప్రతి మానవుని హక్కులు చెల్లించుట ఒక ముస్లిం కర్తవ్యము. ఈ హక్కును చెల్లించకపోవడంతో అతడు అన్యాయుడగును.

అనంతరం ప్రతి అహ్మది జమాఅత్ వ్యవస్థను పాటించుట తప్పనిసరి. తమ బైఅత్ ప్రతిజ్ఞను పాటించుట కూడ అనివార్యము. తమ సర్వ శక్తులతో దానిని నిర్వర్తించుట తప్పనసరి. తాను జమాఅత్ వ్యవస్థకు కట్టుబడి యుంటానని జమాఅత్ ప్రతి సభ్యుడు సమావేశములలో ప్రతిజ్ఞ చేయును. ఈ ప్రతిజ్ఞ కూడ ఒక న్యాసము, దానిని నిర్వర్తించుట కూడ అనివార్యము. ఖిలాఫత్‌తో సంబంధము ఏర్పరచుకొని యుండును, విధేయత వహించునని కూడ ప్రతిజ్ఞ చేయుదురు.

న్యాసములను నిర్వర్తించుటలో గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా సంసార జీవితములో కూడ అమ్మాయి, అబ్బాయి వివాహ బంధములో ఒక్కటైనప్పుడు వారు కూడ ఒకరు మరొకరి కొరకు కొన్ని హక్కులు కలిగియుందురు, ఈ హక్కులను చెల్లించుట కూడ ఒక న్యాసము. అందులో భర్త నెరవేర్చవలసిన కొన్ని న్యాసములు గలవు. ఉదా॥ శ్రీమతి యెక్క మెహర్‌ను చెల్లించుట, ఎప్పుడైన గొడవపడి విడిపోవదల్చినచో హక్కు మెహర్ చెల్లించకూడదనే ఆలోచనలు కల్గినవారి వ్యవహారములు అనేకంగా వస్తుంటాయి. ఈ విషయములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏమని ఉపదేశించి నారనగా ఒక వ్యక్తి ఒక స్త్రీతో వివాహము చేసుకొనుటకు మెహర్ (కన్యాశుల్కము) నిశ్చయించి, చెల్లించనని మనసులో సంకల్పించినచో అతడు వ్యభిచారి అగును. తాను చెల్లించననే ఉద్దేశముతో ఒకరితో రుణము తీసుకొనువాడు దొంగ అగును.

( కన్‌జూలుల్ ఆమాల్ సంపుటి8, భాగము 16, పుట 137, కితాబ్ నిఖా అల్ ఫసులుస్సాలిస్ ఫి సదకి హదీస్ 44719, ప్రచురణ బేయిరూత్ 2004)

న్యాసపు ప్రమాణమును మనం ఏ స్థాయికి చేర్చవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆశించిరో ఒక సారి ఆలోచించండి. మరల వారిట్లు గట్టిగా ఆదేశించిరి. ఒక ముస్లిం సోదరుడు అభిప్రాయము కోరినచో అతనికి సదుద్ధేశముతో అభిప్రాయము ఇవ్వనివాడు అన్యాయము చేసినవాడగును.

( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 244, ఉల్లేఖులు అబిహురైరత, హదీస్ నం8249, ప్రచురణ బేయిరూత్ 1998)

అనగా అన్ని విషయములను దృష్టిలో యుంచుకొని అభిప్రాయము తెలుపనిచో ఇది అన్యాయమగును.

కాని కొందరు వారిపై నమ్మకంను ఏర్పర్చుకొని వారి వద్దకు ఏదైన సలహా తీసుకొనుటకు వచ్చినచో వారు వారికి సరైన సలహాను ఇవ్వరు. వాస్తవానికి ఏదేని విషయము గూర్చి సరైన అవగాహన లేనిచో మన్నించమని తెల్పుచు, మరెవరికైన దాని అవగాహన ఉన్నదని తెలచినచో వారి వద్దకు వెళ్ళమని తెల్పవలెయును, అతనిని గూర్చిన సమాచారం ఇవ్వవలెను. దీనినే సరైన న్యాయము చేకూర్చడం అంటారు.

కొందరు న్యాయవాదులు వద్దకు ఎవరైన సలహా కొరకు వెళ్ళినచో వారు వారి ఫీజు మెత్తంను తీసుకున్నా కూడ వారి సమస్యను పూర్తి శ్రద్ధతో వినకుండానే తప్పుడు సలహాలను ఇవ్వడాన్ని మనము చూస్తూనే ఉంటాము. ఇలాంటి వారు అన్యాయము చేయువారి పరిధిలో చేరుతారు. అదే విధముగా ఇతర వ్యవహారాలలో కూడ ఇలానే చేస్తుంటారు. కావున ఒక వ్యక్తి మన వద్దకు ఏంతో నమ్మకంతో వచ్చినప్పుడు అతనికి సరైన సలహాను ఇవ్వవలెను. అలాకానిచో వారు అల్లాహ్ తాలా తీర్మానం ప్రకారం వారందరు అన్యాయులుగానే గుర్తించబడుదురని అలా మోసం చేయువారందరు గుర్తుంచుకోవలెను. అందుకే ఈ విషయములలో చాలా జాగ్రత్తలు తీసుకొనవలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం న్యాసము చెల్లించుట, అన్యాయము నుండి దూరముండుట గురించి ఏ ప్రమాణమును మనలో చూడదలచిరో వారొక చోట ఇట్లు ఉపదేశించిరి. అన్యాయము, లంచము, ప్రతి అసమంజస కార్యము నుండి పశ్చత్తాపము పడని వ్యక్తి నా జమాఅత్‌లోని వ్యక్తి కాదు. ప్రతి భార్య తన భర్త, ప్రతి భర్త తన భార్యతో అన్యాయముగా వ్యవహరించువారు నా జమాఅత్‌లోని వారు కాదు.

(కిస్తీయే నూహ్ రుహాని ఖజాయిన్ , సంపుటి19, పుట 18-19)

మరల ఇలా తెల్పిరి: “అల్లాహ్ తాలాను ఒంటరి అని నమ్మడంతో పాటు దేవుని ప్రాణుల పట్ల అన్యాయముగా వ్యవహరించకపోవడం తప్పనిసరి. తన సోదరుని హక్కును చెల్లించని వ్యక్తి అన్యాయముగా వ్యవహరించు వ్యక్తి లాఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసించని వాడనబడదు.

( మల్ఫూజాత్ సంపుటి9, పుట106, అంచున వ్రాసినది, ఎడిషన్ 1985 ప్రచురణ లండన్)

మరల వారు ఇలా తెల్పిరి: పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ తాలా నిష్టాపరతను దుస్తులతో నామకరణం చేసెను. **లిబాసుత్తఖ్వా** అను పదము పవిత్ర ఖురాన్ పదము. ఇందులో గల సంజ్ఞ ఏమనగా ఆధ్యాత్మిక అందము నిష్టాపరతతోనే కలుగును. నిష్టాపరత ఏమనగా మానవుడు న్యాసములన్నింటిని, విశ్వాస ప్రతిజ్ఞలన్నింటిని, ఇంకా ప్రజల న్యాసములు, హక్కులలో శక్తిమేర న్యాయముగా వ్యవహరించవలెను. అనగా వాటిలోని చిన్న చిన్న విషయములను కూడ సాధ్యమైనంత వరకు పాటించవలెను.

(అనుబంధము బరాహీనే అహ్మదియ్య, భాగము5, సంపుటి 21, పుట: 210)

న్యాసపు సూక్ష్మాతి సూక్ష్మ విషయములను అన్వేషించి వాటిని ఆచరించుటయే మనలను న్యాసము చెల్లించువారిగా చేయును. ఇందుకు మనము కృషి చేయవలెను. మనపై నున్న హక్కులన్నియు న్యాసములు. మనపై నున్న కర్తవ్యములన్నియు కూడ న్యాసములు. మనము అల్లాహ్ తాలా శుభములకు వారసులు కాదలచినచో వీటిని చెల్లించుట అనివార్యము.

(8వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అల్‌హంద్ లిల్లాహ్, అల్లాహ్ తాలా నేడు జమాఅత్ అహ్మదియ్య స్వీడన్‌కు రెండవ మస్జిద్‌ను నిర్మించుకునే అవకాశంను కల్పించినాడు. దీనికి మస్జిద్-ఎ- మహమూద్‌గా నామకరణం చేయడమైనది.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదీయ్యలో ఆర్థిక త్యాగాలు చేయుటకు పరితపించు వారు అధిక సంఖ్యలో గలరు. జమాఅత్ కొరకు, అల్లాహ్ కొరకు ఖర్చు చేయు ఈ స్వభావాన్ని నేటి కాలంలో హజ్రత్ ముహ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడు మనకు నేర్పించడం జరిగినది. ఏ విధముగానైతే అహ్మదీయుల ఆర్థిక త్యాగాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆశ్చర్య చకితులను చేసినవో, నేడు కూడ ఈ త్యాగాలు ఆశ్చర్యమునకు గురిచేయుచున్నవి.

జమాఅత్ అహ్మదీయ్య ప్రణాళిక ప్రకారం మనము మన అధిక పనులను శ్రమాధానం ద్వారా పూర్తి చేసుకొంటూ ఉంటాము. ఈ విధానం వలన మనకు చాలా వరకు మిగులు బడ్జెట్ ఏర్పడుతుంది. స్వచ్ఛంద సేవకులు, వాలెంటర్స్ ద్వారా కూడ పనులు కొనసాగించడం జరుగుతుంది. మొత్తమునకు ఈ మస్జిద్ నిర్మాణంలో ఏవిధముగానైన తనవంతు భాగంను చెల్లించిన వారందరికి అల్లాహ్ తాలా ప్రతి ఫలం అందించును గాకా!. (ఆమీన్)

నమాజ్ నుండి హజ్ వరకు ఎన్ని ఆజ్ఞలు గలవో అవి అన్నియు మరియు ఆరాధనల ముఖ్య ఉద్దేశం కేవలం ముసల్మానులందరు ఐకమత్యంగానే ఉండవలెననే ఉద్దేశంతోనే ఆజ్ఞాపించడం జరిగినది.

ఈ మస్జిద్ యొక్క సుందరత మరియు దీని పొడవైన గోపురాలు దూరం నుండే ఈ మార్గం నుండి వచ్చిపోయే వారికి కనిపించును. పైగా ఏకేశ్వరోపాసనపు సందేశాన్ని కూడ ఇస్తున్నవి.

మానవుడు ఒకవేళ సత్యవంతుడే అయినచో, విశ్వాసియే అయినచో సహాయం కొరకు అల్లాహ్ తాలాను వేడుకొన్నచో అల్లాహ్ తాలా నుండి తప్పకుండా అతనికి సహాయ సహకారాలు అందును. అంతేగాకా అల్లాహ్ తాలా కూడ తన శక్తి సామార్థ్యములన్నింటిని మానవుని శ్రేయస్సు కొరకే ఖర్చు చేయును. ఇదే ఒక సత్యమైన భక్తుని, విశ్వాసుని చిహ్నం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: ఎవరైతే మస్జిద్‌కు ఉదయం, సాయంత్రం వచ్చెదరో ,అల్లాహ్‌తాలా వారి కొరకు స్వర్గంలో అతిథి సత్కార్యములు చేయును.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 మే 2016 ( 13 హిజ్రత్ 1395 హి.షు) తేదీన మస్జిద్ మహమూద్ స్వీడన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ . اَلرَّحْمٰنِ الرَّحِيمِ . مٰلِكِ يَوْمِ الدِّينِ .
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ .
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ .

అల్‌హంద్ లిల్లాహ్, అల్లాహ్ తాలా నేడు జమాఅత్ అహ్మదియ్య స్వీడన్‌కు రెండవ మస్జిద్‌ను నిర్మించుకునే అవకాశంను కల్పించినాడు. దీనికి మస్జిద్-ఎ- మహమూద్‌గా నామకరణం చేయడమైనది. ఈ మస్జిద్ నిర్మాణానికి స్త్రీలు, పురుషులు అందరు కలసి మెలసి తోడ్పాటును అందించడం జరిగినది. ఈ జమాఅత్ సంఖ్యా పరంగా చిన్నదైనను ఒక ప్రణాళిక ద్వారా దీని నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ విధముగా చూసినచో వాస్తవానికి ఈ ప్రణాళిక వారి కొరకు చాలా పెద్ద ప్రణాళికయే. ఇక్కడ అధికులు నిరుద్యోగులు, వృద్ధులు, పిల్లలు, గృహిణిలే గలరు. అయినను సంపాదించే వారందరు ఉత్సాహంతో ముందుకు వచ్చి తమ సంపాదనలోని అధిక భాగాన్ని ఈ కార్యమునకై సమర్పించడం జరిగినది. అదే విధముగా స్త్రీలు, పిల్లలు కూడ వెనుకంజ వేయకుండా దేవుని గృహ నిర్మాణంలో తమ వంతు కృషిని అందించి ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చే ఉదాహరణను నెలకొల్పినారు. కోరికలు ఎవరికి ఉండవు? అవసరాలు ఎవరికి ఉండవు?. ప్రత్యేకించి ఈ కాలంలో ఒకవైపు ప్రపంచము, మరో వైపు నూతన ఆవిష్కరణలు ప్రజలను తమవైపు ఆకర్శిస్తుంటే, అహ్మదీయుల చేసే ఆర్థిక త్యాగాలను చూసి ప్రపంచము విస్తూపోతూ ఉన్నది. కేవలం మస్జిద్ నిర్మాణం ఒక్కటే కాదు. మస్జిద్ నిర్మాణంతో పాటు నమాజ్ సెంటర్, ప్రదర్శనశాల, మిషన్ హౌజ్ నిర్మాణం, కొనుగోలులు గాకా అనేక ఇతర ఖర్చులు కూడ గలవు. ప్రపంచములోని అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు చేపట్టుచున్నారు. ఇవియేగాకా ఇతర చందాలను కూడ క్రమముగా చెల్లించుచున్నారు. తమ అవసరాలను, తమ నిర్మాణాలను పూర్తి చేసుకొనుచు మధ్యతరహాలో జీవనం కొనసాగించే అహ్మదీయులు, ఆర్థికంగా వెనుకబడిన దేశాలలోని అహ్మదీయుల మౌలిక సదుపాయాలు సమకూర్చుటకై త్యాగాలు చేయుచున్నారు. లేదా బీద దేశాలలో నివసించుచున్న అహ్మదీయుల ఆర్థిక వ్యవస్థ సరిగా లేకున్నను వారు త్యాగాలు చేయుచున్నను ఏర్పడు లోటు బడ్జెట్‌ను ఆయా దేశాల సంపన్న అహ్మదీయులు పూర్తి చేయుచు తమ అవసరాలను తీర్చుకొనుటకై వనరులను సమకూర్చు కొనుచున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదీయ్యలో ఆర్థిక త్యాగాలు చేయుటకు పరితపించు వారు అధిక సంఖ్యలో గలరు. జమాఅత్ కొరకు, అల్లాహ్ కొరకు ఖర్చు చేయు ఈ స్వభావాన్ని నేటి కాలంలో హజ్రత్ ముహ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడు మనకు నేర్పించడం జరిగినది. ఏ విధముగానైతే అహ్మదీయుల ఆర్థిక త్యాగాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆశ్చర్య చకితులను చేసినవో, నేడు కూడ ఈ త్యాగాలు ఆశ్చర్యమునకు గురిచేయుచున్నవి. ఇవన్నియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానం "నీ అవసరములన్నియు పూర్తి చేయుదును"ను నెరవేర్చుటకై చేయించుచున్నాడు.

ఈ మస్జిద్ నిర్మాణం, ఆపై నివాసం ఉండుటకు రెండు గదులు, కార్యాలయాలు, లైబ్రేరి, మొ॥నవి అన్ని కలిసి నాకు తెలిసినంత వరకు సుమారు 37.5 మిలియన్ కరోనర్ లేదా 3.2 మిలియన్ పౌండ్‌లు ఖర్చుచేయడమైనది. ప్రాంగణము, మురబ్బి నివాసం, వంటశాల మొ॥నవి కూడ నిర్మించబడినవి. ప్రాంగణమును ప్రస్తుతం నునుపు చేయుచున్నారు. కార్యనిర్వాహణ వారి అంచనా ప్రకారం మిక్కిలి 10 మిలియన్ల కరోనర్ ఖర్చువచ్చును.

అంతేగాకా జమాఅత్ అహ్మదీయ్య ప్రణాళిక ప్రకారం మనము మన అధిక పనులను శ్రమాధానం ద్వారా పూర్తి చేసుకొంటూ ఉంటాము. ఈ విధానం వలన మనకు చాలా వరకు మిగులు బడ్జెట్ ఏర్పడుతుంది. స్వచ్ఛంద సేవకులు, వాలెంటర్స్ ద్వారా కూడ పనులు కొనసాగించడం జరుగుతుంది. త్వరిత గతిలో ఈ మస్జిద్ నిర్మాణంను పూర్తి చేసి దాని ప్రారంభోత్సావానికి ఏర్పాట్లు చేయుటకై అధికులురాత్రింభవళ్ళు ఇక్కడే పని చేయుచున్నట్లు, గృహాలకు కేవలం కొద్ది సమయానికై వెళ్ళి వచ్చుచున్నట్లు నాతో కొందరు ప్రస్తావించిరి. అయిన కూడ కొన్ని నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదు. ఇక్కడి కాంట్రాక్టర్లు, కూలీలు పనిని ప్రారంభించినను వారి ఇష్టానుసారంగా పనులను వదిలి వెళ్ళెదరు. ఇక్కడి అధికారులు ఒక నిర్ధిష్ఠ సమయాన్ని నిర్ణయించి నన్ను ఆహ్వానించినచో చాలా బాగుండేది. మొత్తమునకు ఈ మస్జిద్ నిర్మాణంలో ఏవిధముగానైన తనవంతు భాగంను చెల్లించిన వారందరికి అల్లాహ్ తాలా ప్రతి ఫలం అందించును గాకా!. (ఆమీన్)

ఇది చాలా అందమైన మస్జిద్. ఈ ప్రాంత వాసులు కూడ ఈ మస్జిద్ అందమును గూర్చి పొగుడుతూ ఉంటారు. రెండు రోజుల క్రితం పత్రికా మరియు రేడియో ప్రతినిధులు ఇక్కడికి వచ్చిరి. ఇది చాలా అందమైన మస్జిద్ అని, దీని వలన ఈ ప్రాంతానికి కూడ అందము వచ్చినట్లు నాతో తెల్పిరి,

త్యాగాలలో చిన్నలు, పెద్దలు తమ వంతు కృషిని ఏ విధముగా చేసారో అందుకు కొన్ని ఉదాహరణలు మీముందు ప్రస్తావించెదను.

11 సంవత్సారాల ఒక బాలిక కొన్ని వందల రూపాయలను చెల్లించి, చాలా కాలం నుండి తన జేబు ఖర్చు కోసం ప్రోగు చేసుకున్న ధనంను ఈ మస్జిద్ నిర్మాణం కొరకు ఇచ్చినట్లు తెల్పినది. 10 లేదా 11 సంవత్సారాల మరో బాలిక ఆ ప్రాంత అధ్యక్షుల వారికి లేదా మస్జిద్ నిర్మాణ బాధ్యులకు 500 రూపాయలను మస్జిద్ నిర్మాణం కొరకు చెందా రూపంలో చెల్లించుతు, తన వద్ద నున్న రెండు రామచిలుకలను అమ్మివేసి ఆ మూల్యంను చెల్లించు చున్నట్లు తెల్పినది. ఇక్కడి దేశాలలో కొన్ని జంతువులను, పక్షులను చాలా ఇష్టంగా పెంచుకుంటారు. కాని అహ్మదీ బాలికలు ఇక్కడి సాధారణ బాలికల వలే ఆ పశుపక్షాదులకు ప్రాధాన్యత నివ్వకుండా అల్లాహ్ గృహ నిర్మాణంనకే తన కోరికపై ప్రాధాన్యత నిచ్చిరి. వాస్తవానికి అసలైన ప్రాధాన్యత, కోరిక కేవలం దేవుని ప్రీతియేనని అహ్మదీయ బాలబాలికలు అర్థం చేసుకున్నారు. వీరందరికి హజ్రత్ ముహ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశము "ఏవరైతే దేవుని గృహ నిర్మాణంలో భాగాస్వాములవుతారో వారు స్వర్గంలో తన గృహమును నిర్మించుకొందురు" ద్వారా అవగాహన ఏర్పడినది. మరల వారు (స) ఇలా తెల్పిరి: పట్టణాలలో ప్రముఖమైన ప్రదేశము మస్జిద్‌యే, మరల వారు (స) ఇలా సూచించిరి, మీ వంశీయుల మధ్య, మీ కాలనీల మధ్య, పట్టణాలలో మస్జిద్‌ల నిర్మాణం చేపట్టుము. కావున వారి (స) సూచన మేరకే మనము ప్రతి చోట మస్జిద్‌లను నిర్మించుచున్నాము.

సాధారణంగా మనము ఎక్కడైన మస్జిద్‌ను నిర్మించినచో పాత్రికేయులు అక్కడి మస్జిద్ నిర్మాణంనకు గల కారణాలు ఏమిటి? ఈ ప్రాంతానికి గల ప్రాముఖ్యత ఏమిటని నన్ను ప్రశ్నించుచుందురు. అదే విధముగా ఇచటి పాత్రికేయులు కూడ నన్ను ప్రశ్నించిరి. మన దృష్టిలో ధనమునకు ప్రత్యేకత లేదు. ప్రాంతానికి ప్రత్యేకత లేదు. అహ్మదీయులు ఉన్న ప్రతి చోట వారు ఆరాధనల హక్కులను చెల్లించుటకు మనము మస్జిద్‌లను నిర్మించవలెను.

ఒక బాలిక ఇచట ఏతికాఫ్ పాటించుచుండెను. ఇక్కడి వ్యవస్థాపకులను సంప్రదించి వారి ఆభరణాలను ఈ మస్జిద్ నిర్మాణానికి సమర్పించినది. చూడడానికి చాలా విలువైన ఆభరణాలు కానప్పటికి, ఆ ఆభరణాలే రాబోవు రోజులలో ఆ బాలికకు ఒక అందం, ఆ ఆభరణాలు ఆ బాలికకు వారి తల్లిదండ్రులు బహుమానంగా ఇచ్చిరి. ఆ బాలిక ఆ ఆభరణాలును మస్జిద్ నిర్మాణం కోసం ఇస్తూ నేను ఈ ఆభరణాలను ఇచ్చినట్లు తమ తల్లి దండ్రులకు చెప్పవద్దని కూడ వేడుకొనినది.

మరొక వఖ్ఫేనౌ బాలిక తన ఆభరణాలను, తన జేబు ఖర్చు కోసం ప్రోగు చేసుకున్న ధనమంతయు ఒక కవర్‌లో పెట్టి, తన వద్ద ఇంతకు మించి మరే విధమైన ధనం మస్జిద్ నిర్మాణం కొరకు, అల్లాహ్ మార్గములో సమర్పించుటకు లేదని ఒక లేఖ వ్రాసి తన తండ్రి దిండు క్రింద పెట్టినది.

అంతేగాకా మరి కొందరు మహిళలు తమ వివాహ వేడుక ఆనంధము పూర్తి కాకుండానే తమ ఆభరణాలను ఎంతో ఇష్టంగా మస్జిద్ నిర్మాణం కొరకు సమర్పించడం జరిగినది.

చాలా మంది మహిళల భర్తలు మస్జిద్ నిర్మాణం కొరకు అధిక మొత్తములో చెల్లించుటకు వాగ్దానం చేసినప్పటికి కూడ తమ ఆభరణాలను, తమ చేతిఖర్చుల కొరకు దాచుకున్న ధనంను మస్జిద్ నిర్మాణం కొరకు చెల్లించడం జరిగినది.

ఇద్దరు మహిళలు వారి వద్ద మస్జిద్ నిర్మాణం కొరకు చెల్లించుటకు ఏమి లేనందున, పాకిస్తాన్‌లో గల తమ పూర్వికుల నుండి ఆస్తిగా లభించిన గృహమును అమ్మివేసి మస్జిద్ నిర్మాణం కొరకు చందా చెల్లించినట్లు తెలుపడం జరిగినది.

ఒక యువకుడు మస్జిద్ నిర్మాణం కొరకు ఒక పెద్ద మొత్తమును చెల్లించుటకు తమ వంతు వాగ్దానం చేసెను. ఆ వాగ్దానంలో తన భార్య చందా కూడ కలదు. కాని దురదృష్టవశాత్తూ ఆ భార్య భర్తలు విడిపోవడం జరిగినది. వాగ్దానం చెల్లించు విషయమై ఆ యువకుడి తండ్రిని సంప్రదించగా ఆ మహిళ విడపోయినది కావున ఆమే వాగ్దానము ఆమే చెల్లించుతుందని సమాధానం ఇచ్చెను, ఈ విషయమై ఆ యువకుడిని సంప్రదించగా ఆ యువకుడు ఆమే పేరుపై నేనే వాగ్దానం చేసినాను కావున ఆ వాగ్దానమును నేనే చెల్లించెదనని చెప్పి తన వాగ్దానంను పూర్తిగా చెల్లించెను. కొన్ని చోట్ల మహిళల సరైన హక్కులను చెల్లించని వారు కూడ మనకు తారస పడుతుంటారు. ఖజా తీర్మాణంను ఉల్లఘించడం వలన వారిపై జమాఅత్ పరమైన చర్యలు తీసుకోవలసి వస్తుంది. వాస్తవానికి అది వారి భాధ్యత, మరియు మహిళల హక్కు, కాని ఇచట నేను తెల్పినట్లు విడిపోయిన తరువాత కూడ వారి వాగ్దానాన్ని నెరవేర్చెవారు కూడ మనలో ఉన్నారు. ఇలాంటి వారే స్వచ్ఛమైన విశ్వాసులు.

మాలిమో జమాఅత్‌కు చెందిన ఒక యువకుడు తాత్కాలికంగా ఉద్యోగం చేయుచుండేవాడు. అతనిని మస్జిద్ నిర్మాణం కొరకు తన వంతు చందాను హెచ్చించమని కోరగా పదివేల రూపాయాల నుండి ఒక లక్ష రూపాయాల వరకు చెందాను పెంచి కేవలం ఒక వారం రోజులు గడిచిన పిమ్మట ఆ యువకుడు 50,000/- కోరెనర్ చెల్లించడం జరిగినది. ఈ విషయంపై నీ ఆర్థిక పరిస్థితులు ఒక ప్రక్కన సరిగా లేవు, పైగా నీవు రెండు సంవత్సరాల సమయంలో నీ చందాను చెల్లించెదనని వాగ్దానం చేసినావు, ఇలాంటి పరిస్థితులలో నీకు ఇంత ధనం ఎక్కడి నుండి లభించినదని ఆ యువకుడిని ప్రశ్నించగా, నేను ప్రోగు చేసుకున్న ధనంతో పాటు నావద్ద ఉన్న ఒక వాహనంను అమ్మి ఈ ధనంను చెందాగా చెల్లించుచున్నాని సమాధానం ఇచ్చెను. ఆ యువకుని ఈ త్యాగము వలన అల్లాహ్ తాలా అనుగ్రహంతో ఒక స్థిరమైన ఉద్యోగం లభించినది. పూర్వం కన్న ఉన్నతమైన జీవితంను జీవించే మరియు ఒక నూతన వాహనాన్ని కొనుగోలు చేయు భాగ్యము కూడ ఆ యువకునికి లభించినది.

ఈ త్యాగాల స్పూర్తి మనకు చాలా మంది అహ్మదీయులలో కనిపిస్తూనే ఉంటుంది. ఇలాంటి ప్రత్యేకతలు కేవలం ఈ దేశంలోనే గాకా ప్రపంచంలో అహ్మదీయులు జీవించుచున్న దేశాలన్నింటిలో ఈ ప్రత్యేకతలు మనకు కనిపించును. కేవలం కొన్ని ఉదాహారణలను మాత్రమే నేను మీ ముందు ప్రస్తావించాను.

ఈ మస్జిద్ ప్రాంతమును, నిర్మాణంను గూర్చిన విషయాలను కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను. ఈ మస్జిద్ నిర్మాణం కొరకు 1999లో శంకుస్థాపన చేయడమైనది. ఇందుకొరకు గౌ॥ ఎహ్‌సానుల్లాహ్ గారు 5వేల మీటర్ల ప్రాంతపు నేల కొనుగోలు చేసి జమాఅత్‌కు అందించడం జరిగినది. ఒక భాగం ఎత్తుపై నుండగా, మరో భాగం సమాంతరంగ ఉండెను. నార్వే మరియు స్వీడన్‌ను, ఆయా దేశాల పెద్ద పెద్ద నగరాలను పూర్తి యూరప్‌తో కలుపు ఒక పెద్ద మార్గం ఈ మస్జిద్ ప్రాంతము ముందు నుండే వెళుచున్నది, చాలా రద్దీగా ఉండే మార్గము ఇది. ఈ మస్జిద్ యొక్క సుందరత మరియు దీని పొడవైన గోపురాలు దూరం నుండే ఈ మార్గం నుండి వచ్చిపోయే వారికి కనిపించును. పైగా ఏకేశ్వరోపాసనపు సందేశాన్ని కూడ ఇస్తున్నవి.

ఈ మస్జిద్ నిర్మాణం పూర్తిగావించ బడినందున ప్రతి అహ్మదీయునికి దీని తరువాత బాధ్యతలను నెరవేర్చు భాగ్యామును, సందేశమును చేరవేయు భాగ్యమును కల్గించునుగాకా! మరియు ఈ మస్జిద్ ఎల్లప్పుడు ఏకేశ్వరోపాసనంను వ్యాపింపజేయు గాకా! మరియు ఇస్లాం భోధనల ఆధారంగా ఏర్పడిన దీని వాస్తవమైన సుంధరత మరియు ఏ లక్ష్యము కొరకు దీనిని నిర్మించడమైనదో ఆ లక్ష్యమును ఎల్లప్పుడు నెరవేర్చుతు వెలుగొందును గాకా!(ఆమీన్)

ఈ భవనము మొత్తము 2353 చదరపు మీటర్ల ప్రాంతముపై నిర్మించబడినది. ఇది 5 అంతస్తుల భవనము. చాలా పెద్ద భవనము ఇది. మస్జిద్-ఏ- మహమూద్, ఇదే అసలైన మస్జిద్ ప్రాంతము, ఈ ప్రాంతానికి 1494 చదరపు మీటర్లు కేటాయించగా. 750 చదరపు మీటర్లను క్రీడల కొరకు కేటాయించడం జరిగినది. ఇవియే గాకా మరి కొన్ని ఇతర నిర్మాణములు కూడ గలవు. మస్జిద్‌నకు రెండు ప్రాంగణములు గలవు, ఒకటి పై అంతస్తులో, రెండవది క్రింది అంతస్తులో అనగా మస్జిద్. అందులో ఒకటి (పై అంతస్తు ) మహిళలకు కాగా రెండవది (మస్జిద్) పురుషులకు కేటాయించడం జరిగినది. ఇస్లాంను అపఖ్యాతికి గురి చేయుటకు ప్రయత్నించువారు సాధారణంగా అవకాశం కోసం ఎదురు చూస్తుంటారు. అందులో భాగాంగానే మీరు మీ ముఖ్యమైన మస్జిద్‌లో మహిళలకు చోటు ఇవ్వకుండా వేరుగా ఎందుకు వారి కోసం ఏర్పాట్లు చేయుదురని ప్రశ్నించెదరు. అట్టి వారికి ఈ మస్జిద్ నిర్మాణమే సరైన సమాధానం. ఎందుకనగా ఒకే

మస్జిద్ బ్లాక్‌లో ఒకే విధమైన రెండు ప్రాంగణములను నిర్మించడం జరిగినది. ఆ రెండు ప్రాంగణాలలో 500 ప్రకారం 1000 మంది నమాజ్ సలుపే అవకాశం ఉండగా, క్రీడల కోసం కేటాయించిన ప్రాంగణములో కూడ సుమారు 700 మంది నమాజ్ సలుపవచ్చును, ఈ విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహముతో మొత్తము 1700 వందల మంది ఏక దాటిగా ఏక సమయంలో నమాజ్ సలుపవచ్చును. నేడు మస్జిద్ ప్రారంభోత్సవము కావున ఇతర ప్రాంతాల నుండి అనేకులు వచ్చినందున ఈ మస్జిద్ పూర్తిగా నిండిపోయినది. కాని సాధారణ సమయాలలో నమాజ్ సలుపు వారి కొరకు ఇది చాలా పెద్ద మస్జిద్ ప్రాంగణము. ఈ దేశపు అహ్మదీయులు అందరు కలసి ఈ మస్జిద్‌లో నమాజ్ చదివినను ఇంకా సగ భాగము ఖాళీగానే యుండును. కావున అహ్మదీయుల సంఖ్యను పెంచడం ఇక్కడి అహ్మదీయుల ప్రాథమిక కర్తవ్యము. ఈ ప్రాంతపు నివాసులలో ఇస్లాంపై గల చెడు అభిప్రాయమును దూరం చేయవలెను. అలా దూరం చేసిన పిమ్మట వారిని ఏకేశ్వరోపాసనం కొరకు అహ్వానించండి. ఈ దేశ ప్రజలు, ప్రభుత్వాలు మన మస్జిద్ కొరకు కొంత భూమిని కొనుగోలు, నిర్మాణం చేయుటకు అనుమతి నివ్వడం వంటి ఉపకారాలకు, ఈ దేశ వాసులను అల్లాహ్ తాలాకు సమీపులను చేయడమే మనము వారికి ఇచ్చే ఉత్తమమైన ప్రతి ఫలం. అంతేగాకుండా మనము అధిక సంఖ్యలో ముందుకు వచ్చి ప్రార్థనలను కొనసాగించుతు, స్వయంగా మస్జిద్‌కు నమాజ్ చేయుచు, పరిసర ప్రాంతాల వారికి ఇస్లాం ప్రచారం, ఇస్లాం భోధనల నుండి పూర్తి అవగాహన కల్పించినప్పుడే మస్జిద్ హక్కును నెరవేర్చిన వారమగుదుము. ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక చోట ఇలా తెల్పిరి:

"నేటి కాలంలో మన జమాఅత్‌కు చాలా మస్జిద్‌లను నిర్మించవలసిన అవసరం ఎంతైనా గలదు. ఇవి దేవుని గృహాలు, ఏ ప్రాంతములో, ఏ గ్రామములో మన జమాఅత్ మస్జిద్ నిర్మాణం జరుగునో ఆ ప్రాంతము లేదా ఆ గ్రామము అభివృద్ధి చెందుటకు పునాది వేసుకున్నదని భావించుకొనుము. ఒకవేళ ఏదేని గ్రామములో లేదా ఏదేని పట్టణములో ముసల్మానులు అల్ప సంఖ్యలో ఉన్నచో, అచట ఇస్లాం అభివృద్దిని గాంచినచో అచట ఒక మస్జిద్‌ను నిర్మించవలెయును. ఆ తరువాత దేవుడు స్వయంగా ముసల్మానులను తీసుకవచ్చును. (అనగా ఇతర ప్రాంతపు ముసల్మానులు కూడ వచ్చెదరు. మరియు అక్కడి ప్రాంతీయుల సంఖ్య కూడ పెరుగును.) కాని మస్జిద్ నిర్మాణములో గల నిబంధన ఏమిటనగా కేవలం దేవుని ప్రీతికొరకు మరియు స్వచ్ఛమైన సంకల్పంతో నిర్మాణంను చేపట్టవలెయును. మానవ కోరికలు, మరే విధమైన చెడు ఉద్దేశములు ఆ సంకల్పంలో ఉండకూడదు. అప్పుడే దేవుడు శుభములను అందించును".

ఈ నిబంధనపై ఎల్లప్పుడు ప్రతి ఒక్కరు ఆలోచించ వలెయును. మనస్సులో కేవలం స్వచ్ఛత మాత్రమే ఉండాలి, ఎలాంటి తుచ్ఛ కోరికలు, వైశమ్యాలు, భేదభావాలు ఉండకూడదు. కేవలం దేవుని ప్రీతిని పొందుటకు మాత్రమే త్యాగాలు చేయాలి. మస్జిద్ నిర్మించి ఆ మస్జిద్‌ను జనవాసాలుగా తీర్చిదిద్దినచో అల్లాహ్ తాలా శుభములు అధికంగా లభించును.

మరల ఈ విధముగా తెల్పిరి: "జమాఅత్‌కు స్వంత మస్జిద్ ఉండవలెను. అందులో మన జమాఅత్ ఇమాం ప్రసంగములు, హిత బోధనలు చేయాలి, జమాఅత్ సభ్యులందరు కలసి ఆ మస్జిద్‌లోనే నమాజ్‌లు సల్పవలెయును. ఐక్యమత్యంలోనే కలసి మెలసి ఉండడంలోనే లాభములు గలవు". ఇది చాలా సున్నితమైన అంశం. అన్ని చోట్ల నివసించే వారందరు గుర్తుంచుకోవాలి. నార్వేలో నివసించే వారైన, డెన్మార్క్‌లో నివసించే వారైన, లేదా ప్రపంచములో మరే దేశంలో నివసించే వారైన మస్జిద్‌ను జనవాసంగా తీర్చిదిద్దుటలో గల అంతర్యం కేవలం ఐక్యతయేనని గుర్తుంచ కోవాలి. కావున ఆ ఐక్యతను కాపాడుకొనుటకు ఎల్లప్పుడు ప్రయత్నించాలి.మరల ఇలా తెల్పిరి: "చెడు సహవాసాల వలన విభేదాలు తలెత్తుతాయి. ఈ సమయంలోనే ఐక్యతను, స్నేహమును పెంపొందించు కోవలసినది". అందుకే ఐక్యమత్యంతో, స్నేహంతో, ప్రేమానురాగాలతో, ముందుకు సాగిపొమ్ము, "చిన్న చిన్న విషయాలను పట్టించు కోకుము". చిన్న చిన్న పొరపాట్లపై తగాదలు, గొడవలు, అపోహాలు తలెత్తకుండ చూసుకొనుము. "విభేదాలకు దారులు తీయు చిన్న చిన్న విషయాలను విడనాడుము".

(మల్ఫూజాత్ సంపుటి7, పుట 119, 120, ఎడిషన్ 1985)

నేడు ముసల్మానులు ఇస్లాం భోధనలను మరచి పోవడం వలన అనేక దురాచారములు ఇస్లాంలో చోటు చేసుకోవడం వలన ముస్లింలు అనేక వర్గాలుగా విడిపోవడం జరిగినది. ఇస్లాం విలువలు ఒక ప్రక్కన పెట్టినచో కనీసం మానవత విలువలను కూడా వారు మరచిపోయి జీవనం కొనసాగించు చున్నారు. కాని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హస్తముపై బైఅత్ చేసినాము. కావున మనము మన స్వార్థమును వీడి కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం కొరకు మాత్రమే ప్రయత్నించవలెను. ఇతరుల నుండి గుణపాఠం నేర్చుకోవలెను. మనము ఎల్లప్పుడు ఐక్యంగానే ఉండాలి. పరస్పరం సోదర, స్నేహ భావంను నెలకొల్పుకోవలెను. అందుకొరకు అల్లాహ్ తాలా సూచించిన మార్గాములను అనుసరించుము. అందుకై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం నమాజ్‌ల విషయమై, మస్జిద్ ల విషయమై మనకు చేసిన ఉపదేశములను ఇప్పుడు నేను మీ ముందు ప్రస్తావించెదను.

వారు (అ) ఇలా తెల్పిరి: "సామూహిక నమాజ్‌ల ద్వారా ఐక్యత నెలకొనును. ఈ ఉద్దేశమునకై ప్రతిఫలమును ఏర్పాటు చేయబడినది. ఆ ఐక్యతను ఆచరణ రూపంలో చూపించుటకై ఒకరి కాళ్ళు మరొకరి కాళ్ళతో సమానంగా యుండవలెనని ఆదేశించడమైనది". ఎప్పుడైతే ఒక వరసలో నిలుచుందురో అప్పుడు పాదాలన్నింటిని ఒకే క్రమంలో ఉంచవలెను. మరియు మడుమలు కూడ సమానంగా ఉంచవలెను. ఒకే వరసలో ఉండవలెను, "వరస కూడ సక్రమంగా ఉండవలెను". ఒకరు మరొకరితో దగ్గరగా నిలుచోవలెను. దీని భావం ఏమనగా ఒకే మానవునిలా ఉండవలెను. ఎంత క్రమముగా ఉండవలెననగా చూసూవారికి కూడ వీరు ఒక్కరే అనే భావన కలగాలి. "మరియు ఒకరి నుండి మరొకరికి శుభములు వ్యాపింపవలెను". ఒకరిలో ఆధ్యాత్మికత అధికంగా ఉండవచ్చును, మరొకరిలో తక్కువగా ఉండవచ్చును, ఆధ్యాత్మికత తేజస్సు ఒకరి నుండి మరొకరికి ప్రవేశించాలి. "స్వార్థం మరియు స్వార్థ బుద్ధిని కల్గించే భేద భావాలు ఉండకూడదు". ఇది వారి(అ) కోరిక. స్వార్థం, స్వార్థ బుద్ధి రెండు పూర్తిగా అంతరించిపోయి పరస్పరం ఒకటిగా నిలువాలి. మానవునిలో ఇతరుల శక్తులను స్వీకరించు స్వభాంగలదని తప్పకుండ గుర్తుంచుకోగలరు. మరియు ఈ ఐక్యమత్యం కొరకే ప్రతి రోజు ఐదు పర్యాయముల నమాజ్‌లు తమ తమ కాలనిలో గల మస్జిద్‌లలో, ప్రతి జుమా నమాజ్‌ను ఆయా పట్టణంలోని పెద్ద మస్జిద్‌లలో చదువలెనని మరియు అదే విధముగా సంత్సరమునకు ఒక్కసారి వచ్చు పండుగ నమాజ్‌ను ఈద్‌గాల వద్ద సలుపవలెనని, అదే విధముగా ప్రపంచములో ఉన్న ముస్లింలందరు సంవత్సరములో ఒక్కసారి ఖాన ఖాబా వద్ద ఏకం కావాలని సూచించడమైనది.

(లెక్చర్ లుదియానా, రుహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 281,282)

నమాజ్ నుండి హజ్ వరకు ఎన్ని ఆజ్ఞలు గలవో అవి అన్నియు మరియు ఆరాధనల ముఖ్య ఉద్దేశం కేవలం ముసల్మానులందరు ఐకమత్యంగానే ఉండవలెననే ఉద్దేశంతోనే ఆజ్ఞాపించడం జరిగినది. కాని దురదృష్టం కొద్ది ప్రపంచములో అందరికన్న భేదభావాలు, వైశమ్యాలు, అల్లకల్లోల పరిస్థితులు ఎక్కువగా ముసల్మానులలోనే గలవు. కావున ఈ లక్ష్యయాలను నెరవేర్చవలసిన భాధ్యత, ప్రపంచమునకు స్వచ్ఛమైన ఇస్లాంను మరియు ఇస్లాం యొక్క ప్రయోజనాత్మకమైన భోధనలను తెలియజేయు భాధ్యత మన అహ్మదీయులపైనే అధికంగా గలదు.

మరల వారు ఇలా తెల్పిరి: మస్జిద్‌లకు అందము ఆయా నిర్మాణాల వలన రాదు. కేవలం స్వచ్ఛతతో మస్జిద్‌లో నమాజ్‌లు సల్పువారి వలనే అందము వచ్చును. అలా కానిచో మస్జిద్‌లన్నియు నిర్మానుష్యంగా మారును. ముసల్మానుల మస్జిద్‌లను గూర్చి తెలుపడం జరిగినది. మరల వారు (అ) ఇలా తెల్పిరి: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ చాలా చిన్నది. ఖర్జూర కొమ్మలతో కప్పును వేసినారు. వర్షా కాలంలో ఆ కప్పు నుంచి వర్షపు నీరు కురిసేది. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ ప్రపంచ ప్రియులు ఒక మస్జిద్‌ను నిర్మించిరి. దానిని అల్లాహ్ తాలా ఆదేశాను సారం కూల్చివేయడం జరిగినది. ఆ మస్జిద్ నామము మస్జిద్ –ఎ– జరార్, అనగా నష్టం కల్గించు మస్జిద్. ఆ మస్జిద్ ప్రాంతమును మట్టిలో కల్పడం జరిగినది. అందుకే మస్జిద్‌లను నిర్మించుటలో ముఖ్యలక్ష్యం కేవలం దైవభక్తియై యుండవలెను.( మల్ఫూజాత్ సంపుటి8, పుట 170. పడిషన్1985) నమాజ్‌లు సల్పువారి వలనే మస్జిద్‌లకు అందము వచ్చును.

కావున ఈ మస్జిద్ నిర్మాణంలో నిశ్చయముగా పురుషులు, మహిళలు, పిల్లలు అందరు త్యాగాలు చేసినారు. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దు:ఆలు, బోధనలు మనకు సాధారణంగా ధర్మమునకు ప్రపంచము పై ప్రాధాన్యత నిచ్చు అవగాహణను కల్పించినాయని పిల్లలు ప్రత్యేకించి తమ స్వచ్ఛమైన, అమాయకత్వపు, కల్మషం లేని త్యాగాలను చేసిచూపుతు నిరూపించినారు. మనము మస్జిద్‌లను ప్రాపంచిక ప్రయోజనాల

దృష్ట్య నిర్మించకుండా కేవలం నమాజ్ సలుపువారిని దృష్టి యందుంచుకొనుచు, అల్లాహ్ తాలా ప్రీతి పాత్రులను పొందుటకై మాత్రమే నిర్మించుతాము. కావున అల్లాహ్ తాలా కొరకు శ్రీకారం చుట్టిన ప్రతి పని తరువాత మనము ఒక లక్ష్యమును పొందిన తరువాత మన జీవన ముఖ్య లక్ష్యసాధనలో అలసత్వం ఏర్పడకూడదనే ఆలోచన మనలో తప్పక కలగాలి, మేము ఒక అందమైన మస్జిద్‌ను నిర్మించినందున మా బాధ్యత నెరవేరినదని, మా కర్తవ్యము ముగిసినదని ఆలోచించకూడదు. వాస్తవానికి మస్జిద్‌ను నిర్మించిన పిదపయే మన అసలు కర్తవ్యము ప్రారంభమగును. ఇచట నివాసముండు వారందరు ఈ విషయాన్ని తప్పకుండా గ్రహించాలి. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. " వమా ఖలక్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియా బుదూన్" (అజ్జారియాత్:57) అనగా మేము మానవులను , జిన్నాతులను కేవలం ఆరాధనల కొరకే సృష్టించినాము. కావున గుర్తుంచుకోవలసినది ఏమనగా మనము ఆరాధనల హక్కును నెరవేర్చాలి, ఈ ఆరాధనల హక్కులు కేవలం మనము క్రమం తప్పకుండా మస్జిద్‌కు వెళ్ళి నమాజ్‌లు సల్పినప్పుడు మాత్రమే నెరవేరుతాయి. నేను ఇంతకు ముందు కూడ ఒక హదీసును మీ ముందు ప్రస్తావించినాను. కావున అల్లాహ్ తాలా తన భక్తులను ఏవిధముగా ప్రేమించునో, ఏవిధముగా వారిని అనుగ్రహించునో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అల్లాహ్ తాలా మనకు " ఎవరైతే సాముహికంగా మస్జిద్‌లో నమాజ్‌ను సలుపుదురో వారికి 27 రేట్లు పుణ్యం లభిస్తుంది" అని తెలుపడమైనది.

(బుఖారి కితాబుల్ స్వలాత్, బాబ్ :ఫజీలత్‌జుమా హదీస్ సంఖ్య 645)

మరల మరొక హదీసులో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపిరి: ఈ హదీసును హజ్రత్ అబూహురైర (ర) ఉల్లేఖించిరి. ఒక వ్యక్తి తన గృహములో లేదా మరొక చోట ఒంటరిగా సల్పిన నమాజ్ కన్న మస్జిద్‌కు చేరి సాముహికంగా సల్పిన నమాజ్‌కు 25 రేట్లు అధికంగా, మరో చోట 27 రేట్లు అధికంగా ప్రతిఫలం చేకూరుతుంది. ఇలా ఎందుకనగా ఆ వ్యక్తి కేవలం నమాజ్ కొరకు చాలా శ్రద్ధతో పరిశుద్ధతను పాటించి మస్జిద్ వైపునకు అడుగులు వేయును , ఈ విధముగా అతడు వేయు ప్రతి అడుగుకు ఒక స్థాయి పెరుగుతూ ఉండును. దాని ఫలితంగా అతన ఒకొక్క చెడు అతని నుండి దూరమవుతూ ఉండును. అంతేగాకా అతడు నమాజ్ చదువున్నంత వరకు మరియు ఆ తరువాత కూడ అనగా అతడు ఆ స్థానం నుండి కదులు వరకు దైవదూతలు అతని కొరకు కరుణా ప్రపూర్ణమైన దు:ఆలు చేయుదురు. వారు ఈ విధముగా దు:ఆ చేయుదురు, "ఓ అల్లాహ్ ! ఇతనిపై నీ ప్రత్యేక కరుణను కురిపించుము", మానవుడు నమాజ్ కొరకు వేచి యుండు సమయమంతయు నమాజ్‌లో భాగంగానే లెక్కింపబడును. ( బుఖారి కితాబుల్ స్వలాత్, బాబ్ :ఫజీలత్‌జుమా హదీస్ సంఖ్య 647) నమాజ్ కొరకు నిరీక్షించినందులకు అల్లాహ్ తాలా ప్రతిఫలములు అందించడని భావింపకుము. నమాజ్ కొరకు మస్జిద్‌కు వచ్చి నిరీక్షించు వారందరికి అతడు పుణ్యఫలమును ప్రసాధించును.

మరో హదీసులో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: ఎవరైతే మస్జిద్‌కు ఉదయం, సాయంత్రం వచ్చెదరో,అల్లాహ్‌తాలా వారి కొరకు స్వర్గంలో అతిథి సత్కార్యములు చేయును. (బుఖారి కితాబుల్ స్వలాత్, బాబ్ :ఫజీలత్‌జుమా హదీస్ సంఖ్య 645)

ఈ హదీసు ద్వారా తెలుయునది ఏమనగా ఎవరైతే మస్జిద్‌కు వచ్చెదరో వారు అల్లాహ్ తాలా అతిథులు. ఈ మస్జిద్ నిర్మించుకొన్నందున మనము అల్లాహ్ తాలాకు గతంలో కన్న అధికంగా కృతజ్ఞతలను పరస్పరం ప్రేమానురాగాలతో చెల్లించవలెను. మీరందరు చెల్లించాలి, ఇక్కడ నివాసం ఉంటున్న అహ్మదీయులు, ప్రపంచ నలుమూలలలో నివసించే అహ్మదీయులందరు కృతజ్ఞతలను చెల్లించాలి. మస్జిద్‌కు క్రమం తప్పకుండా వస్తూ, ఇస్లాం బోధనలకు ఉదాహరణగా నిలుస్తూ, ప్రపంచ ప్రజలకు ఇస్లాం బోధనలను పరిచయం చేయవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు తెల్పినట్లుగా మస్జిద్ ఇతరులను ముసల్మానులుగా మార్చుటకు దోహదపడుతాయి. ఒకవేళ మన ఆచరణలు ఇస్లాం బోధనలకు భిన్నంగా ఉన్నచో, ఒకవేళ మనము ఇస్లాం సందేశమును ఇతరులకు అందించనిచో వాస్తవమైన ఇస్లాం అందమునకు వారు ఆకర్షితులు కాకుండా కేవలం హైవేపై మెరిమిట్లు గొలిపే మస్జిద్ గోపురపు అందానికి ఆకర్షితులు అగుదురు. మస్జిద్ యొక్క వాస్తవమైన అందము అందులో నమాజ్ సలుపు వారు తమ ఆధ్యాత్మికతను ప్రదర్శించినప్పుడు మాత్రమే బహిర్గత మగును. తాత్కాలిక ఉత్సాహంతో చేసిన త్యాగాలు కూడ చాలా స్ఫూర్తినే ఇచ్చాయి. కాని నిరంతరం కొనసాగు త్యాగాల పరంపర మాత్రం నేటి నుండే ప్రారంభమగును. ఈ మస్జిద్ బహిరంగ అంథమును ఆధ్యాత్మిక అందముగా మార్చవలెను. మనము చేయవలసిన ఈ కార్యము చాలా శ్రమతో కూడినది. ఆధ్యాత్మిక అందము ఒక క్రమమును కోరుకుంటుంది. దాని సాధనకై క్రమం తప్పకుండా ప్రయత్నించవలెను. కావున అహ్మదీయులందరు ఈ ఆధ్యాత్మిక అందమును స్థాపించుటకు ప్రతిజ్ఞ చేసుకోవలెను.

నేను పఠించిన పై సూక్తులలో ఒక ప్రాయశ్చిత్తము (తోబా) అధ్యయములోనిది. అందులో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపుచున్నాడు. ఎవరైతే అల్లాహ్ తాలాపై, ప్రళయ కాలంపై, విశ్వాసం ఉంచి నమాజ్‌లు సలుపుదురో, జకాత్ చెల్లించెదరో వారే మస్జిద్‌లను జనవాసాలుగా తీర్చిదిద్దెరు. కావున అల్లాహ్ తాలాతో గాకా మరేవరితో కూడ భయము నొందకుము, వీరే త్వరలో మార్గదర్శనం పొందువారుగా లెక్కింపబడుదురు.

కావున మస్జిద్ నిర్మాణం చేపట్టుటకై అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసం ఉండవలెను. మానవుడు అన్ని రకాల అన్యారాదనల నుండి తనను తాను రక్షించుకొన్నప్పుడే అల్లాహ్ తాలా పై మానవునికి సంపూర్ణ విశ్వాసం ఏర్పడుతుంది. అన్నింటిని ప్రసాదించు వాడు కేవలం అల్లాహ్ తాలాయే నని భావించవలెను. మరల ప్రళయ కాలంపై విశ్వాసంను గూర్చి గలదు, దీని వివరణ చాలా గలదు. కాని మానవుడు కేవలం ఈ విషయాలపైనే దృష్టి కేంద్రీకరించినచో మానవుడు ప్రపంచపు చిన్న చిన్న విషయాల కొరకు వెచ్చించుచున్న తన పూర్తి శక్తి సామర్థ్యాలను, ఆలోచనలను పూర్తిగా వీడి కేవలం పరలోకపు బహుమానాలను పొందుటకు తనవంతుగా పూర్తి శక్తి సామర్థ్యాలతో ప్రయత్నించును.

అల్లాహ్ తాలా మరో చోట ఇలా తెలియ జేయుచున్నాడు. وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ لِّلَّذِينَ اتَّقَوْا أَفَلَا تَعْقِلُونَ (యూసుఫ్: 110) ఎవరైతే దైవభీతిని అలవర్చుకొనిరో వారికి ప్రళయ కాలపు గృహము చాలా ప్రయోజనంను చేకూర్చును. ఒక విశ్వాసి మస్జిద్‌ను నిర్మించి ఒక గృహమును నిర్మించుకొన్నాడు. కాని ఆ గృహ జనవాసం మరియు మస్జిద్ జనవాసం దైవభీతితో అనుసంధానం చేయడమైనది. కావున మస్జిద్ నిర్మాణపు హక్కు కూడ దైవభీతిని అలవర్చుకున్న పిదపయే నెరవేర్చగలము. దైవభీతిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పిరి:

"పరిశుద్ధుడుగా మారుటకు కంటికి కనిపించే ఈ పెద్దపెద్ద పాపాల నుండేగాకా అనగా వ్యభిచారం, దొంగతనం, ఇతరుల హక్కులను హరించడం, బాధ్యతలను వదిలి వేయడం, అనవసరంగా ఇతరుల ప్రాణాలు తీయడం, లేదా లోభితనం నుండి దూరం ఉండుట మొ॥నవి, వాటిపై నిశ్చలత్వంను వహిస్తు, చెడు స్వభావాలన్నింటిని పూర్తిగా వీడి, వాటికి భిన్నంగా సంస్కారవంతమైన లక్షణాలలో కూడ వృద్ధి చెందవలెను. మలినమైన, వ్యర్థమైన ఆలోచనలను, అలవాట్లను వీడి ఉన్నతమైన, ఉత్తమమైన సుగుణాలను అలవర్చుకోని వాటిలో వృద్ధి చెందవలెను. ప్రజలతో సుతిమెత్తగా వ్యవహరించుకొనుము. ప్రజలతో సుతిమెత్తగా వ్యవహరించుట, వారిని చిరునవ్వుతో పలకరించుట, ఆప్యాయతను కనబర్చుట మొ॥నవి సుగుణాలు. ప్రజలను ప్రేమగా, ఆప్యాయతతో పలకరించుట, వారి మనసును సంతోష పెట్టునట్లు నడుచుకొనుట, వారు ఎవరని చూడకుండానే వారు ముస్లింలు అయినను, ముస్లిమేతరులు అయినను, తమ వారైనను, పరులైనను వారందరిపట్ల సోదర భావంను ప్రదర్శించుట, అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన, సత్యమైన విధేయతను ప్రదర్శించుటయే దైవభీతి. సేవల స్థానంను మహమూద్ అన్వేషించునట్లు, అల్లాహ్ తాలా ప్రీతి పాత్రమైన దృష్టి తమపై పడునట్లు సేవలు చేయవలెయును. ఈ విషయాలను ఆచరించుట వలనే మానవుడు పరిశుద్ధునిగా భావింపబడును. మరియు ఏ వ్యక్తిలో ఈ సుగుణాలన్నియు ఉండునో అతడే వాస్తవంగా దైవజనుడు. అనగా కేవలం ఒక్కొక్క లక్షణమే ఏవ్యక్తిలోనైన ఉన్నచో అతడు దైవజనుడుగా కీర్తింపబడడు. సుగుణాలన్నియు, సులక్షణాలన్నియు ఒక వ్యక్తిలోనే ఉన్నచో అతనినే దైవజనుడిగా కీర్తించెదరు. కేవలం ఒక సత్కార్యం చేసి, కొద్దిపాటి చందా చెల్లంచి, నమాజ్‌లు సల్పినంత మాత్రమునే పుణ్యాత్ములు కాలేరు. కాని చందా చెల్లించుట, నమాజ్‌లు సలుపుట, సేవ కార్యక్రమాలు చేయుట, మానవతా దృక్పథంతో నడుచుకొనుట, ఉత్తమముగా సంభాషించుట, ఉన్నతంగా వ్యవహరించుట వంటివి దైవజనుల లక్షణాలు. కావున ఇవన్నియు ఒక్కరిలోనే ఉండనంతవరకు వారు దైవజనులు కాలేరు. (మల్ఫూజాత్, సంపుటి 4, పుట 400. ఎడిషన్ 1985, లండన్)

అందుకే నేను తెల్పినట్లు మన భాధ్యతలు పెరుగుచున్నవి. ఈ మస్జిద్‌ను ఎల్లప్పుడు జనవాసాలుగా తీర్చిదిద్దుటకై మనలో ఒక గొప్ప విప్లవాన్ని

సృష్టించుకోవలసిన అవసరం మనకు ఎంతైన గలదు.

మరల నమాజ్‌ను నెలకొల్పుటకై మనకు ప్రత్యేక శ్రద్ధను చూపించిరి. నమాజ్‌ను నెలకొల్పడం అనగా ఐదు పర్యాయములు సామూహికంగా సలపడం. కావున ఈ మస్జిద్ సుంధరత కూడ నమాజ్ చేయువారి సంఖ్యపైనే ఆధారపడి యున్నది. అది కూడ కేవలం అల్లాహ్ తాలాను ఆరాధించువారు లేదా ఆరాధించుటకు ప్రయత్నించు వారి ద్వారనే సాధ్యమవుతుంది. మరల జకాత్ చెల్లించుట వైపు శ్రద్ధ చూపిరి. పేదవారి హక్కులను చెల్లించుటవైపు కూడ శ్రద్ధను చూపిరి. అల్లాహ్ తాలా మరియు ప్రళయ కాలంను విశ్వసించిన ఒక స్వచ్ఛమైన విశ్వాసుడు నమాజ్‌లను సలుపుచు, ఆరాధనలు చేయుచు, తన ధనంను పరిశుద్ధము చేసుకొనుటకై ప్రయత్నించును కూడ, అందుకు తన ధనంలో కొంత భాగాన్ని అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయడం, అతని భక్తుల హక్కులను నెరవేర్చుటకై ఖర్చు చేయుట ద్వారా తన ధనంను పరిశుద్ధ పర్చుకొనును. నేటి కాలంలో ధనాన్ని త్యాగం చేయు సరైన విధానపు అవగాహణ కేవలం అహ్మదీయులకు కాకుండా ప్రపంచంలో మరెవరికి లేదు.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల జకాత్‌ను చెల్లించుట వైపు శ్రద్ధ చూపినాడు. తమ ధనంను ఖర్చు చేయుటవైపు శ్రద్ధ చూపినాడు. జకాత్‌ను ప్రత్యేకించుతు కూడ శ్రద్ధ చూపినాడు. జమాఅత్‌లో జకాత్ చెల్లించుట వైపు శ్రద్ధ చూపించడం లేదని, వాస్తవానికి ఇది ఇస్లాం మూల స్థంభాలలో ఒకటి, దీనిని వీడి ఇతర చందాలపై ఎక్కువ శ్రద్ధ చూపించడం జరుగుతుందని కొందరు అభ్యంతారాలు వ్యక్తం చేస్తూ ఉంటారు. ఇది చాలా పొరపాటు. జకాత్ ఎవరిపైన విధిగావింపబడునో వారికి జకాత్ చెల్లించుట వైపు శ్రద్ధ చూపించ బడుతుంది. నేను కూడ గత కొన్ని సంవత్సరాలుగా సమయ సంధర్భానుసారం జకాత్‌ను క్లుప్తంగా వివరిస్తూ అనేక జు:మా ప్రసంగాలు ఇచ్చినాను. ఇంత జరుగుచున్నా కూడ శ్రద్ధ చూపడం లేదనడం భావ్యం కాదు. అంతేగాకుండా ఖిలాఫత్ వ్యవస్థతో జకాత్‌కు కూడ చాలా దగ్గరి సంబంధము గలదు. ఖిలాఫత్ స్థాపనను గూర్చిన సూక్తిలో ఖిలాఫత్ వ్యవస్థకు మార్గదర్శం, భవిష్యవాణిని గూర్చి తెల్పిన పిదప, తరువాత సూక్తులలో నమాజ్‌ను స్థిరపర్చు, జకాత్‌ను చెల్లించుటవైపు అల్లాహ్ తాలా శ్రద్ధ చూపించడం జరిగినది. నేను పైన తెల్పినట్లుగా జకాత్ అందరిపైన విధి గావింపబడలేదు. పైగా జకాత్‌కు ఒక ప్రమాణికం గలదు. అందుకు కొన్ని నిబంధనలు గలవు. కేవలం జకాత్ చెల్లింపులతో మన ఖర్చులన్నియు పూర్తిగావింపబడవు. ప్రపంచములో నేడు చాలా విశృత స్థాయిలో జమాఅత్ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుచున్నవి, వాటిని నెరవేర్చుటకై ఇతర చందాలవైపు కూడ ప్రజలలో ఆసక్తిని పెంపొందించవలసి యుండును. ఇవియే గాకుండా వసియ్యత్ మరియు ప్రతి నెల కొంత మొత్తమును చెల్లించుటకు వాగ్దానం చేసి వాటిని తమ శక్తి కనుగుణంగా చెల్లించు విధానంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిరి.

మొత్తానికి నేను ఆ వివరణలలోకి వెళ్ళడం లేదు, కేవలం సంధర్భము వచ్చినందున నామమత్రముగా పేర్కొనుచున్నాను. కావున ఒకవేళ ఇతర చందాలు, ప్రోత్సాహకాలను గూర్చి ఎక్కువ శ్రద్ధచూపుటలో ఎలాంటి తప్పిదము లేదని ప్రతి ఒక్కరు గ్రహించాలి. ఏది ఏమైనప్పటికి మస్జిద్ నిర్మాణం పూర్తి అయిన మరుక్షణం నుండే మన భాధ్యతలు పెరుగును, కావున మనము వాటిని నెరవేర్చుటకై ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకున్నచో ఇటువైపు ఆసక్తి కలుగును. ప్రళయ కాలంను జ్ఞప్తికి తెచ్చుకున్నచో ఇటువైపు శ్రద్ధ పెరుగును. తమలో దైవభక్తిని పెంపొందించుకున్నచో ఇటువైపు శ్రద్ధ కలుగును. అల్లాహ్ తాలా అనుగ్రహంను పొందవలెనని నిశ్చయించుకున్నచో మస్జిద్ హక్కులను చెల్లించగలము. నమాజ్‌లను చెల్లించుట ద్వారా, మానవసేవా కార్యక్రమాల ద్వారా ఆ హక్కులను చెల్లించవచ్చును. నేటి కాలంలో ధర్మానికి పటిష్ఠత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా లభించవలసి యుండగా, వారి (అ) వలనే లభించినది. ఎందుకనగా వారు (అ) హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసునిగా ఈ ప్రపంచమునకు రావడం జరిగినది. మరియు ఇస్లాం బోధనలకు అనుగుణమైన వాస్తవమైన ఉదాహరణలను నెలకొల్పుటకు, ఇస్లాం కోల్పోయిన ఘనతను మరల సాధించుటకై అల్లాహ్ తాలా వారిని అవతరింపజేసెను. వారు (అ) చివరి ఉత్తరాధికారి, ప్రపంచమునకు ఇస్లాం యొక్క అద్భుతమైన బోధనలను తెలియపర్చుటకు వారు వచ్చిరి. కావున ప్రపంచమునకు ఇస్లాం యొక్క అందమైన రూపురేఖలను చూపించుటయే వారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశము.

మరల నేను పఠించిన సూక్తులు అవి హజ్ అధ్యాయమునకు చెందినవి. ఎవరికైతే ప్రపంచములో పటిష్ఠత చేకూరునో వారిలో ఉద్భవించు ప్రత్యేకతలను గూర్చి అల్లాహ్ తాలా ఆయా సూక్తులలో వివరించెను. వాటిలో నమాజ్‌ను సల్పడం, జకాత్‌ను చెల్లించడం, సత్యవాక్కులను వ్యాపింపజేయడం, చెడును నివారించడం వంటివి గలవు, ఖిలాఫత్ వ్యవస్థకు వారి(అ) ద్వారనే నేటి కాలంలో పునరుద్ధరణ కావలసి యుండెను, జరిగినది. నేడు ప్రపంచములో కేవలం జమాఅతే అహ్మదీయ్యలోనే ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుచున్నది. మరియు స్వచ్ఛమైన ఇస్లాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుచున్నది.

కావున ప్రతి అహ్మదీయునిపై చాలా గొప్ప భాధ్యతలు గలవు. వాటిని గూర్చి ఆలోచించవలెను. వాటి అంతర్యమును అర్థం చేసుకోవలెను. అందుకొరకై తమ వాగ్దానాలను పూర్తి చేయుచు, తమ ఆలోచనలను అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు అనుగుణంగా మలచుకోవలెను. అంతేగాకుండా "అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన భక్తులకు అల్లాహ్ తాలా తన సహాయ సహకారాలు అందించును" అనే సూక్తిని కూడ ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. మరల మానవుడు ఒకవేళ సత్యవంతుడే అయినచో, విశ్వాసియే అయినచో సహాయం కొరకు అల్లాహ్ తాలాను వేడుకొన్నచో అల్లాహ్ తాలా నుండి తప్పకుండా అతనికి సహాయ సహకారాలు అందును. అంతేగాకా అల్లాహ్ తాలా కూడ తన శక్తి సామార్థ్యములన్నింటిని మానవుని శ్రేయస్సు కొరకే ఖర్చు చేయును. ఇదే ఒక సత్యమైన భక్తుని, విశ్వాసుని చిహ్నం. వీరే అల్లాహ్ తాలా యొక్క హక్కులను తూచ తప్పకుండా నెరవేర్చెదరు. మరియు దేవుని పట్ల భయం, విశ్వాసంను పెంచుకొను వారు. దైవభీతితో జీవనం కొనసాగించువారు. ఇతరులను కూడ సన్మార్గంపై నడుచుకొమ్మని మార్గం చూపువారు. చెడునుండి నివారించువారు.

అల్లాహ్ తాలా మనందరికి ఈ విషయాలన్నింటిని అవగాహణ చేసుకునే భాగ్యమును కల్గించు గాకా!, అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చు అవకాశంను కల్పించును గాకా!, పరస్పరం ప్రేమాభిమానాలలో వృద్ధి చెందుతు మస్జిద్ యొక్క హక్కులను కూడ నెరవేర్చు భాగ్యమును ప్రసాధించును గాకా!, ఇస్లాం ప్రచారం చేయు స్థోమతను ప్రసాదించును గాకా!, కేవలం తాత్కాలిక త్యాగాలే గాకుండా ఆధ్యాత్మిక వృద్ధి కొరకు ఆర్థిక త్యాగాలను ఎల్లప్పుడు చేయుచు, తమలో ఒక నూతన మార్పును ఏర్పాటు చేసుకొను శక్తిని ఇచ్చు గాకా!, ఈ కాలంపు ఇమాం, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసునితో మనము చేసిన వాగ్దానములను పూర్తి చేయు భాగ్యమును ప్రసాధించును గాకా! (ఆమీన్)

❁❁❁

## వార్షిక ఇజ్తిమా మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యా, అత్ఫాలుల్ అహ్మదియ్యా భారత్ 2016

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ అమోదముతో ఖుద్దాముల్ అహ్మదియ్యా భారత్ 47వ అత్ఫాలుల్ అహ్మదియ్యా భారత్ 37వ వార్షిక ఇజ్తిమా అక్టోబర్ 15,16,17 2016 తేదీలలో ఖాదియాన్ దారుల్ అమాన్‌లో అంగరంగ వైభవముగా నిర్వహించబడును. యువకులు, బాలలందరు ఈ జాతీయ ఇజ్తిమాలో పాల్గొనుటకు ఇప్పటి నుండే సన్నాహాలు మొదలు పెట్టగలరు. ఈ ఇజ్తామాలో ఖాయిద్లు తప్పక పాల్గొనవలెను. యువకులు, బాలలను ఈ ఇజ్తిమాలో పాల్గొనుటకు గట్టిగా ఖాయిద్లు ప్రోత్సహించగలరు. ఈ ఇజ్తిమాలో పాల్గొని దీని ఆధ్యాత్మిక ప్రయోజనములను పొందుటకు అల్లాహ్ తఆలా మనందరికి అనుగ్రహించుగాక! ఆమీన్.

వార్షిక ఇజ్తిమా 2016 కమిటి అధ్యక్షులు

ప్రొ।। ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 16 June 2016 Issue No.15

MANAGER
NAWAB AHMAD
Mobile.: (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

( 2వ పేజి తరువాత)

అదేవిధముగా సమాజంను మిక్కిలి అందముగా, సుందరముగా తీర్చిదిద్దే అల్లాహ్ తాలా యొక్క మరో ఆదేశమును నేను నేడు మీముందు ప్రస్తవించనున్నాను. అల్లాహ్ తాలా పవిత్రలో ఈవిధముగా తెల్పుచున్నాడు

“అల్లజీన యున్‌ఫికూన ఫి స్సర్రాయి వజ్జర్రాయి వల్ కాఝిమీనల్ ఘైజ వల్ ఆఫినా అనిన్నాసి వల్లాహ్ యుహిబ్బుల్ ముహ్‌సినీన్” ( ఆలే ఇమ్రాన్:135)

అనగా సంపదలు ఉన్నను, దారిద్రమున్నను అల్లాహ్ మార్గమున ధనమును వినియోగించువారును, తమ కోపమును నిగ్రహించు కొనువారును, ఇతరులను క్షమించువారును, సత్కార్యములు చేయువారిని అల్లాహ్ ప్రేమించును.

హక్కుల నిర్వాహన ప్రతి ముస్లిం యెక్క విధి అని నేను ముందే తెల్పినాను. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా హక్కుల నిర్వాహనకు గల ప్రమాణాలు ఏమిటని ? మనకు తెలియజేయడం జరిగినది. అంతే గాకా సమాజం యెక్క అంధము హక్కులను నెరవేర్చడంతో పాటు త్యాగాలు చేయడం ద్వారా కల్గుతుందని హితబోధ చేయడం జరిగినది. కేవలం హక్కులను చెల్లించడంతో సరిపోదు. అప్పుడప్పుడు ఆ హక్కులను చెల్లించుటకు కొన్ని త్యాగాలు కూడ చేయవలసి ఉంటుంది. ఏ సమాజంలోనైతే ప్రతి ఒక్క మానవుడు పరస్పరం హక్కులను నెరవేర్చడమే గాకా త్యాగాలు చేస్తూ ఆ హక్కులను నెరవేర్చుచున్నచో ఆ సమాజం వాస్తవంగా అల్లాహ్ తాలా నిర్దేశించిన ప్రమాణాలను చేరుకుటుంది. దానినే మనము స్వర్గంను తలపించు సమాజం అంటాము. దాని దృష్యం మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచర వర్గంలో కనిపిస్తుంది. దానిని గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను: “ వ యూసిరూన అలా అన్‌ఫుసిహిం వలౌ కానా బిహిం ఖసాసతున్” ( అల్ హషర్:10) అనగా వారు పేదవారైనప్పటికి ఇతరులకు తమపై ప్రాముఖ్యతను ఇచ్చురు. ఎప్పుడైతే ఇలాంటి ఆలోచనలు, ఇలాంటి ఆచరణలు తలపెట్టదమో అప్పుడే మనలో త్యాగపు ధ్యేయం జనించును. తన మనస్సు కోరికలను కూడ అదుపులో ఉంచుకోగలడు. ఇతరుల శ్రేయస్సు కోరుకొనును. ఉపకారవంతమైన నడవడికను అవలంభించును. ఈ నడవడిక యెక్క ఉన్నత స్థాయి ఘనతకు ఉదాహరణ మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో మనకు కనిపించును. తమరు (స.అ.సం) తమ కూతురిని వధించిన వానిని కూడ క్షమించివేసిరి.

(సిరతుల్ హల్ బియాత్ భాగం 3, అధ్యాయము (స.అ.సం) యుద్ధఘట్టం, పుట 131-132, ప్రచరణ బేయిరూత్ 2002)

మరల వారు (స.అ.సం) తమ అనుచరులకు కోపమును తగ్గించుకొని ఉన్నతమైన లక్షణాలను చూపించవలెయునని బోధనలు మరియు ఉపధేశములు ఇచ్చిన విధానమును గూర్చి ఒక ప్రత్యేకమైన ఉల్లేఖనం గలదు. ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమక్షంలో హజ్రత్ అబూబకర్ రజి యల్లాహు తాలా అనుహు ను దుర్భషలాడుచుండెను. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా నిశబ్దంగా ఉండిరి. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ముసి ముసి నవ్వులు నవ్వుతు ఆ వ్యక్తి మాటలను వినుచుండెను. కొద్ది సేపటికి ఆ వ్యక్తి దౌర్జన్యం హద్దులు మీరడంతో హజ్రత్ అబూబకర్ రజిమల్లాహ్ తాలా కూడ అతనికి సమాధానంగా కొన్ని కఠినమైన పదాలు వాడడం జరిగినది. ఆ చర్య వలన ఆం హజ్రత్ సల్లల్లాహుల అలైహి వసల్లం గారి ముఖంలో అయిష్టత ఏర్పడినది. వారు (స.అ.సం) అచటి నుండి వెళ్ళిపోయిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ఉపస్థితులై ఆ వ్యక్తి మీ సమక్షంలో నన్ను దుర్భషలాడు చున్నప్పుడు మీరు అచటే కూర్చోనియున్నారు. కాని నేను అతని మాటలకు సమాధనంగా కొన్ని పధాలు ఉపయోగించడంతో మీరు కోపము చెందుచ అచటి నుండి విచ్చెసిరి అని విన్నవించుకోగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా సమాధనం ఇచ్చిరి. అతను దుర్భషలాడు తున్నప్పుడు నీవు నిశబ్దంగా ఉన్నప్పుడు అల్లాహ్ తాలా యెక్క దేవదూత నీవైపు నుండి సమాధానం ఇచ్చుచుండెను, కాని ఎప్పుడైతే నీవు సమాధానం ఇవ్వడం ప్రారంభించితివో అప్పుడు ఆ దేవదూత అచటి నుండి వెళ్ళిపోయను. అచటకు షైతాన్ వచ్చెను. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట: 543-547 , ఉల్లేఖులు అబిహురైరత హదీస్ నం 9622, ప్రచురణ బేయిరూత్1998) ఆ సంఘటణ తదుపరి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అచట ఉండుట శ్రేయస్కరం కాదనునది బహిర్గతమవు చున్నది.

ఈ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అనుచరులకు క్రమశిక్షణ నేర్పించిరి. వారి న్యాయమైన కోపాన్ని కూడ దయాగుణంగా మార్చివేసిరి. అంతేగాకుండా వారికి ఉపకారవంతమైన నడవడికను అలవర్చిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అనుహ్ ఈ విధముగా తెల్పిరి: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏనాడు కూడ తమ వ్యక్తిగతం వలన తమపై జరగిన దౌర్జన్యాలకు ప్రతీకారం తీర్చుకోలేదు. ( సహీ బుఖారి కితాబుల్ మనాఖిబ్ బాబ్ సిఫతు న్నబి (స.అ.సం) హదీస్ నం 3560)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: “దేవుని ప్రియమైనవారిని చాలా దారుణంగా దుర్భాషలాడేవారు, చాలా దారుణంగా హింసించ సాగారు, అయిన కూడ చివరికి వారికి ఆరిజ్ అనిల్ జాహీలిన్( అల్ ఆరాఫ్: 200) అనే భిరుదుయే లభించినది. స్వయంగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కూడ హింసించిరి, దుర్భాషలాడిరి, హేళనచేసిరి, కాని ఆ సద్గుణాల అస్థిత్వం అందుకు ప్రతి చర్యగా ఏమి చేసెను? వారి కోసం దు:ఆ చేసెను, ఎందుకనగా మూర్ఖులతో దూరం ఉన్నచో నీ గౌరవాన్ని, మరియు నీ ప్రాణాలను కాపాడుతానని, తిరుగుబోతులెవరు నీ పై దాడి చేయకుండ రక్షించుతానని అల్లాహ్ తాలా వాగ్దానం చేసినాడు. చివరికి అదే జరిగినది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యతిరేకులెవరు వారిలో ఎలాంటి లోపాన్ని చూపించలేక పోయారు. చివరికి వ్యతిరేకులే స్వయంగా హీనించబడి హుజూర్ గారి పాధాల వద్ద చేరిరి,లేదా హుజూర్ గారి కళ్ళ ఎదుటయే మరణించిరి.

(మల్ఫూజాత్ సంపుటి1,పుట103)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుల నడవడికను గూర్చిన ఒక ఉదా॥ ను మీకు తెల్పుదును. డా॥ మార్టిన్ క్లర్క్ మరణపు కేసులో మౌల్వి ముహమ్మద్ హుస్సేను బటాల్వి క్రైస్తవుల తరపున సాక్ష్యం చెప్పుటకు కోర్టుకు వచ్చెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి న్యాయవాది మౌల్వి ఫజల్ దీన్ గారు అహ్మదీయేతరులు అయినప్పటికి మంచి స్వభావం గలవారు. వారు మౌల్వి ముహ్మద్ హుస్సేను బటాల్వి గారి సాక్ష్యమును బలహీన పర్చుటకు కోర్టులో హేళనప్రదమైన అతని వంశంపారంపర్య విషయాలను ప్రశ్నించసాగిరి. దాంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వకీల్ గారిని వెంటనే అడ్డుకొనుచు నేను మౌల్వి గారిని ఇలాంటి ప్రశ్నలు అడుగుటకు ఏమాత్రం అనుమతినివ్వను అని హుజూర్ గారు వెంటనే వకీల్ గారి మూతికి చేయు అడ్డుపెట్టిరి. (సేకరణ: అహ్మదియ్యా చరిత్ర భాగం1, పుట 543 అనుబంధము) ఇది హుజూర్ గారి ఉన్నతమైన లక్షణము. తమను తాము ఆపధలోకి నెట్టుకొనుచు తన ప్రాణ శత్రువు గౌరవ మర్యాదలను కాపాడిరి. (రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz